# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-06-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **యువత వినూత్నంగా ఆలోచిస్తూ సవాళ్లను అధిగమించి విజయాలు సాధించాలని పిలుపునిచ్చిన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్.**

2. **ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 4 వేల 399 రోజులను పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి.**

3. **రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్న గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.**

4. **ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి.**

==========================

యువత వినూత్నంగా ఆలోచిస్తూ సవాళ్లను అధిగమించి విజయాలు సాధించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ సూచించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో గవర్నర్ ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 52 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 12 వేల మందికిపైగా విద్యార్థులకు పట్టాలు అందజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ,

వాయిస్...27 సెకన్లు

--------------------------

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 4 వేల 399 రోజులను పూర్తి చేసుకోవడంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి మధ్య సమతుల్యతను పాటిస్తూ నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ మరింత బలమైన, సురక్షితమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన దేశంగా ఎదిగిందని పేర్కొన్నారు. అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించిన మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు.

అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. జాతీయ భద్రత, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు దేశ ప్రజల్లో

విశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు.

మరోవైపు... వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసినందుకుగాను నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్రమంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించింది.

---------------------------

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. చిత్తూరు జిల్లా కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామిస్వామివారిని మంత్రి ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, సాగునీరు, పరిశ్రమలు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొంటూ,

వాయిస్..30.. సెకన్లు

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు, అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. విజయనగరం జిల్లాలోని శ్రీ రాజమన్నార్ గోపాలస్వామి దేవాలయంలో నిర్వహించిన "ఆలయ యోగా"లో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొని యోగాసనాలు వేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరిలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కె.వెంకటప్రసాద్ పాల్గొన్నారు. కడపలోని క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన "కుటుంబ యోగా" కార్యక్రమంలో వెయ్యికి పైగా కుటుంబాలకు చెందిన నాలుగు వేల మంది పాల్గొని ఆసనాలు వేశారు. శ్రీకాకుళంలోని కార్గిల్ పార్కులో నిర్వహించిన ప్రత్యేక యోగా శిబిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలాగే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద జరిగిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ,

వాయిస్..25.. సెకన్లు

---------------------------

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సూచించారు. నెల్లూరులో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన చర్యలు తీసుకుకోవాలని సూచించారు.

---------------------------

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు బైపాస్ రోడ్డులో సుమారు 8 కోట్ల 61 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ పనులకు మంత్రి నిన్న శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ, ప్రజల, ప్రయివేట్ భాగస్వామ్యం – పీ4 విధానంలో సాలూరును అభివృద్ధి చేయనున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేస్తూ,

వాయిస్ ..30.. సెకన్లు

---------------------------

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రమాద ఘటన బాధితులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈ రోజు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన కార్మిక కుటుంబాలతో పాటు.. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఉక్కు కర్మాగారం ప్రమాద ఘటన బాధితులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉక్కు కర్మాగారం కార్మికుల సమస్యలు, ఉద్యోగ భద్రత అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

---------------------------

గుంటూరు జిల్లా మంగళగిరిలోని అఖిల భారత వైద్య, విజ్ఞాన సంస్థ–ఎయిమ్స్‌లో ఆయుష్ వైద్య విభాగం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతేమ్ శాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఆయుష్ వైద్య విభాగాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అహంతేమ్ శాంతా సింగ్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య విధానాలతో పాటు సంప్రదాయ భారతీయ వైద్య విధానాలను సమన్వయం చేస్తూ సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందించాలనే లక్ష్యంతో ఆయుష్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎయిమ్స్ మంగళగిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తోందని, ఇకపై ఆయుష్ విభాగం ద్వారా కూడా మరింత విస్తృతమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

---------------------------

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు పారిశ్రామిక అభివృద్ధి కీలకమని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీ శ అన్నారు. విజయవాడలోని రతన్ టాటా హబ్‌లో నిర్వహించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు– ఎంఎస్ఎంఈ సామర్థ్యాల పెంపు కార్యక్రమంలో ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ–కామర్స్, జీఎస్‌టీ, ట్రేడ్‌మార్క్‌లు, డిజిటల్ మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధి వ్యూహాలతో పాటు ప్రభుత్వ పథకాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, వాటిని త్వరలోనే పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

=====================